RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ   శుక్రవారం 28- 8- 2026   సంపుటి : 6   సంచిక : 203   ఎడిటర్ : ఆనంద్ రావు   పేజీలు : 8  వెల : 3-00

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో 98.47% పూర్తి



- మిగిలిన 5,269 మందికి 31లోగా ఇచ్చేందుకు చర్యలు
- కొత్త వారి కోసం కూడా రాష్ట్రానికి 1.90 లక్షల డోసుల వ్యాక్సిన్ త్వరలో రాక
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

వివరాలు 2లో

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ఏడుగురు మృతి...కొందరికి తీవ్ర గాయాలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రులు
- తోణ సహాయక చర్యలకు అధికారులకు ఆదేశాలు

2లో



# నేపాల్ జల విలయంతో
# 300 మందికిపైగా భారతీయుల గల్లంతు

- చాలా మంది మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారే..
- నేపాల్‌లో చిక్కుకున్న వందలాది మంది
- టిబెట్‌లో మరో 200 మంది
- జాడ తెలియని హైదరాబాద్ మహిళ!
- 23 మంది తెలంగాణవాసుల ఆచూకీ గల్లంతు:
- మంత్రి పొంగులేటి
- ఏపీకి చెందిన ఏడుగురు కూడా..
- ఎక్కడ చూసినా బురద.. కొండరాళ్లు
- 1500 మంది గల్లంతు
  52 హెలికాప్టర్లతో సహాయక చర్యలు
- 466 మందిని కాపాడిన బలగాలు



ఆస్పత్రులు, మార్చురీల్లో తమవారి కోసం వెతుక్కుంటున్న బాధితులు
భారతీయులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టామన్న విదేశాంగ శాఖ
ఈశా ఫౌండేషన్ బృందం ఆచూకీ తెలియకపోవడంపై జగ్గీ వాసుదేవ్ కన్నీళ్లు
త్రిశూలి ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులు కూడా.

న్యూఢిల్లీ, **అభ్యుదయం**

నేపాల్ జల విలయంతో వందలాది మంది భారతీయులు చిక్కుకుపోయారు. వరదల్లో 300 మందికిపైగా గల్లంతయ్యారు. వరదల కారణంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో.. ఎక్కడెక్కడ ఎంత మంది చిక్కుకున్నారు, వరదల్లో గల్లంతైనవారు ఎంత మంది అన్న వివరాలపై పూర్తి స్పష్టత రావడం లేదు. గురువారం సాయంత్రం వరకు అందిన గణాంకాల మేరకు 300 మందికిపైగా భారతీయులు గల్లంతయ్యారని, ఇంకా వందలాది మంది చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అందులో భారత్ నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లిన

- మిగతా 2లో

## హన్మకొండలో బిఆర్ఎస్ ధర్న

### హరీష్ రావు అరెస్ట్‌తో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు



వరంగల్,**అభ్యుదయం** బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు,

- మిగతా 2లో

## ఆనాడు ప్రాజెక్టులు కొనసాగించి ఉంటే
## ఈ దుస్థితి వచ్చేదా

- జగన్ దుర్నీతి వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేకుండా పోయాయి
- గత వైఫల్యాలను కప్పిపుచ్చి మాట్లాడడం విడ్డూరంగా ఉంది
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు



2లో

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్

# మీరాలం చెరువుకు మహర్దశ

**పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన సిఎం రేవంత్**



మిగతా 2లో

హైదరాబాద్,**అభ్యుదయం**

: హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా



## ఎఐసిసి పరిధిలో
## కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్

నిజామాబాద్, అభ్యుదయం

మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది

అభ్యుదయం
The Pride of Telugu national daily
శుక్రవారం 28-8-2026

## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్27 లోక్‌సభ నియోజకవర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీారు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు.

## మీారాలం చెరువుకు మహర్దశ



పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

## హన్మకొండలో బిఆర్ఎస్ ధర్నా



కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

# నేపాల్ జల విలయంతో

## 300 మందికిపైగా భారతీయుల గల్లంతు






(మొదటి పేజి (తరువాయి)

పర్యాటకులతోపాటు,

అక్కడి త్రిశూలి జలవిద్యుత్ కేంద్రం పనిచేస్తున్న 73 మంది భారతీయ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. ఇటు నేపాల్‌లో, అటు టిబెట్‌లో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు నేపాల్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో 200 మందికిపైగా భారతీయులు చిక్కుకుపోయారని.. వారు తిరిగి రావాల్సిన మార్గం వరదల్లో దెబ్బతినడంతో వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం నేపాల్‌కు అన్నిరకాల సహాయం అందిస్తున్నామని, ఇప్పటికే రెండు విమానాల్లో సహాయక సామగ్రిని పంపామని వెల్లడించారు.

మానస సరోవర్ యాత్రికులే ఎక్కువ

నేపాల్ జల విలయం నేపథ్యంలో.. ఎంత మంది ఆ దేశ పర్యటనకు వెళ్లారు, ఎక్కడెక్కడ ఉన్నారు, వరదల సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఎంత మంది ఉన్నారనే వివరాలపై రాష్ట్రాలు వివరాలు సేకరిస్తున్నాయి. అందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అందిన వివరాలను ప్రకటిస్తున్నాయి. తమిళనాడు నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారిలో 20 మంది సురక్షితంగా ఉన్నారని, మరో బృందంలోని 37 మంది, చెన్నై నుంచి ఇంకో బృందంలో వెళ్లిన 49 మంది ఆచూకీ తెలియడం లేదని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ఇక మహారాష్ట్ర నుంచి 57 మందితో కూడిన ఒక బృందం, మరో 25 మంది వరకు విడివిడిగా మానస సరోవర్ యాత్రకు వెళ్లారని, వారి ఆచూకీ ఇంకా లభించలేదని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తమ రాష్ట్రానికి చెందిన 53 మంది నేపాల్‌లో చిక్కుకుపోయారని కేరళ ప్రకటించింది. ఇక పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది బృందం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మరో 61 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ తెలిపింది.

ఆనాడు ప్రాజెక్టులు కొనసాగించి

## ఉంటే ఈ దుస్థితి వచ్చేదా

విశాఖపట్నం,ఆగస్ట్27 ఈరోజు రాష్ట్రంలో వ్యవసాయం దెబ్బతినడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగనే కారణమని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఆ రోజు ప్రాజెక్టులు కొనసాగించి ఉంటే.. నేడు ఎల్ నినో వచ్చినా సరే ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ అని అభివర్ణించారు. ఎల్ నినో కంటే పెద్ద విపత్తు వైఎస్ జగన్ అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టులు గాడిలో పెట్టామని తెలిపారు. ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్.. తన పాలనను గుర్తుపెట్టుకోకుండా మాట్లాడడం బాధగా ఉందన్నారు. ఎల్ నినో పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. రైతుల పట్ల ప్రేమ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని వైసీపీ అధినేత జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. సభలో అన్నింటికీ సమాధానాలు చెబుతామని పేర్కొన్నారు. సెంబ్లీకి వస్తే ఐదేళ్లలో చేసిన అన్యాయాలను నిలబెట్టి.. చెబుతామంటూ జగన్‌కు స్పష్టం చేశారు. క్రిమినల్ ముసుగులో ఓ రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఇలా ఉన్నాడని.. లేకుంటే ఎక్కడ ఉండే వాడో కూడా తెలియదని జగన్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. రెడ్ బుక్ ఇంప్లిమెంట్ చేస్తే.. ఎవరైనా ఉంటారా? అని వైసీపీ అధినేతను సూటిగా ప్రశ్నించారు.మ వద్ద కక్ష సాధింపులు ఉండవని కుండబద్దలు కొట్టారు. వైసీపీ హయాంలో బలహీన వర్గాలపై దమనకాండకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో 98.47% పూర్తి

అమరావతి, హెచ్ పీవీ టీకా (వ్యాక్సిన్) పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా 98.47 శాతం పూర్తయినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ బారి నుంచి సంరక్షించే చర్యల్లో భాగంగా ఈ వ్యాక్సిన్ ను 14-15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. స్వర్ణ గ్రామ/వార్డు లెక్కల ప్రకారం ఈ ఏడాది మార్చి నాటికి 14 ఏళ్లు వచ్చి 15 ఏళ్లు దాటని బాలికలు 3,45,377 మంది ఉండగా వీరిలో గురువారం మధ్యాహ్నం నాటికి 3,40,108 మంది (98.47%)కి వ్యాక్సిన్ ఇచ్చినట్లు వెల్లడించారు. మిగిలిన 5,269 మంది బాలికలకు ఈ నెల 31లోగా వ్యాక్సిన్ అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం ద్వారా మొదట్లో ఉన్న అపోహలు దూరం కావడంతో తమ కుమార్తెలకు వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు వచ్చారని మంత్రి పేర్కొన్నారు.కొత్తగా 14 ఏళ్లు నిండిన బాలికల కోసం కూడా...

తొలుత ఆగస్టు చివరి నాటికి నిర్దేశించిన వారికి వ్యాక్సిన్ పంపిణీ పూర్తి చేయాలని కేంద్రం సూచించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 98.47% మేర పురోగతి సాధించడం విశేషం. మరోవైపు కొన్ని రాష్ట్రాల్లో వ్యాక్సిన్ పంపిణీ తక్కువగా ఉందన్న ఉద్దేశంతో డిసెంబరు 31వ తేదీ వరకు గడువు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం గురువారం సమాచారాన్ని పంపించింది. అలాగే 14 ఏళ్లు నిండిన బాలికలకు కూడా వ్యాక్సిన్ ఇచ్చేందుకు కేంద్రం ప్రభుత్వం త్వరలో 1,90,890 డోసుల వ్యాక్సిన్ ను రాష్ట్రానికి పంపించబోతుంది. 14 ఏళ్ల బాలికలు తల్లిదండ్రులతో కలిసి వ్యాక్సిన్ కోసం నేరుగా పీహెచ్సీ, అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లాలని అధికారులు సూచించారు.వ్యాక్సిన్ పంపిణీ పురోగతిని అనుసరించి కేంద్రం రాష్ట్రానికి తగిన ప్రాధాన్యశీ ఇస్తోంది. ఈ వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభమైన అనంతరం రెండు దపాలుగా కలిపి రాష్ట్రానికి 3,81,780 డోసులు రాష్ట్రానికి అందాయి. దీనికి సమర్థంగా సద్వినియోగం చేసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. డిసెంబరు 31 అనంతరం హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీని రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో జతచేస్తారు.

**రియాక్షన్ కేసులు లేవు: కమీషనర్ చక్రధర్ బాబు**

వ్యాక్సిన్ పొందిన 3.40 లక్షల మంది బాలికలకు సంబంధించి ఎటువంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు తెలిపారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించడంలో హెచ్ పీవీ వ్యాక్సిన్ కీలకపాత్ర పోషిస్తోంది. ఈ వ్యాక్సిన్ అత్యంత ప్రభావంతమైంది. సురక్షితమైంది కూడా. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే వేచి ఉంటున్నారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. గార్డాసిల్-4 క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను సింగిల్ డోస్ విధానంలో 0.5 మి.లీ. మోతాదుగా ఎడమ పైభుజంలో ఇంట్రామస్క్యులర్‌గా ఇస్తున్నారని చక్రధర్‌బాబు వివరించారు.

**జిల్లాల వారీగా టీకా సాధన**

100 శాతం, అంతకంటే ఎక్కువ సాధించిన జిల్లాలలో అనకాపల్లి (103.93%), బాపట్ల (103.54%), చిత్తూరు (102.15%), కాకినాడ (103.51%), కోనసీమ (104.12%), కృష్ణా (103.52%), కర్నూలు (100.72%), మార్కాపురం (112.64%), నంద్యాల (101.83%), ఎన్‌టీఆర్ (100.58%), పల్నాడు (103.49%), పార్వతీపురం మన్యం (101.51%), తిరుపతి (103.67%), వైఎస్సార్ (105.00%) ఉండగా90 నుంచి 99.99 శాతం సాధించిన జిల్లాలలో అనంతపురము (94.57%), ఏలూరు (94.30%), ప్రకాశం (96.45%), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (95.22%), శ్రీ సత్యసాయి (96.37%), శ్రీకాకుళం (98.12%), విశాఖపట్నం (92.31%), విజయనగరం (98.84%), పశ్చిమ గోదావరి (99.19%) ఉన్నాయి. అదేవిధంగా 90 శాతం కంటే తక్కువ సాధించిన జిల్లాలలో అల్లూరి సీతారామరాజు (54.51%), గుంటూరు (87.20%), పోలవరం (73.68%) ఉన్నాయని తెలిపారు.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

పల్నాడు,ఆగస్ట్27 పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు. కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు

. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మైనింగ్ ఎజి జయరాజు ఇళ్లపై ఎసిబి దాడులు

## భారీగా నగదు, నగలు స్వాధీనం



హైదరాబాద్,ఆగస్ట్27భాగ్యనగరంలో మరోసారి ఏసీబీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం తెల్లవారుజాము నుంచే సోదాలు మొదలయ్యాయి. భూపాలపల్లితో పాటు హైదరాబాద్, సూర్యాపేట, తాండూరు ప్రాంతాల్లోని 8 చోట్ల అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయి.

సోదాల్లో జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదు, బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బోడుప్పల్‌లో జీ ప్లస్ వన్ బిల్డింగ్, ల్యాండ్ డాక్యుమెంట్లను గుర్తించి.. పరిశీలిస్తున్నారు. బ్యాంకులో రూ.60 లక్షల నగదు ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే రెండు కార్లు, రెండు బైక్‌లు, జనగామలో ఐదు ఎకరాల భూమి ఏసీబీ అధికారుల తనిఖీల్లో బయటపడింది. సోదాలపై ఏబీసీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్ మాట్లాడుతూ.. భూగర్భ జల గనుల శాఖ ఏడీ జయరాజు నివాసంలో పాటు మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఉదయం నుంచి జరుగుతున్న సోదాల్లో నలభై తులాల బంగారాన్ని గుర్తించామన్నారు. జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదుతో పాటు ఆయన బ్యాంకు ఖాతాలో నగదును కూడా గుర్తించామని చెప్పారు. జనగామలో జయరాజుకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని.. ఆయనపై ఏసీబీకి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లోనే నాలుగు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయని సాయి మనోహర్ తెలిపారు. తాండూరు, వరంగల్‌లోని జయరాజ్ సన్నిహితులు, బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు జరుగుతున్నాయని అన్నారు. బోడుప్పల్‌లో జీ ప్లస్ వన్ బిల్డింగ్‌తో పాటు రెండు కార్లు, రెండు బైక్‌లను కూడా గుర్తించామన్నారు. సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతాయని.. సోదాల అనంతరం ఆయన అక్రమాస్తులపై క్లారిటీ వస్తుందని వెల్లడించారు. జయరాజ్ ఇటీవలే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు.

ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతు న్న కొందరితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గతంలో అనేకసార్లు వెలు ్లవెత్తాయి. ఈ వ్యవహారంలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టరా..? అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

### భారతీయ విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఇక్కట్లు




వాషింగ్టన్,ఆగస్ట్27 అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసు కున్నాయి .వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ శిక్షణ కోసం కొన్ని వీసా అపాయింట్ మెంట్లను మార్చుతున్నారు. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొంతమంది దరఖాస్తుదారులకు కూడా అపాయింట్‌మెంట్లు రద్దు చేసి, కొత్త తేదీని తర్వాత తెలియజేస్తామని సమాచారం అందించారు

ఇటీవలి కాలంలో అమెరికాలో హెచ్-1బీ ఆమోదాల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైగా ఉంది. ప్రస్తుతం అమెరికా యూనివర్సిటీలలో 3,30,000 మందికి పైగా భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందువల్ల వీసా ఇంటర్వ్యూ తేదీలో ఆలస్యం విద్యార్థుల యూనివర్సిటీ జాయినింగ్ తేదీలను, ఉద్యోగుల జాబ్ ఆఫర్లు, రీలొకేషన్ ప్లాన్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే ఎఫ్-1 స్టూడెంట్ వీసాలు లేదా హెచ్-1బీ వర్క్ వీసాల జారీని పూర్తిగా నిలిపివేయలేదు. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్‌లో అంతరాయం మాత్రమే ఏర్పడుతోంది. అమెరికా ఇప్పటికీ భారతీయ విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులకు ముఖ్యమైన గమ్యస్థానంగానే ఉంది. అయితే వీసా స్క్రీనింగ్, హెచ్-1బీ ఖర్చులు, ఎంపిక విధానం, ఎఫ్-1 నిబంధనలు, అపాయింట్‌మెంట్ టైమ్‌లైన్లలో మార్పులు రావడంతో అమెరికా వెళ్లే ప్రణాళిక గతంలో కంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన అవసరం ఏర్పడింది.

# జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17 లక్షల కోట్లు

- **59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను తెరిచిన ప్రజలు**
- **వివరాలను వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ**

న్యూఢిల్లీ,ఆగస్ట్27: దేశవ్యాప్తంగా జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లకు చేరాయి. 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను ప్రజలు తెరిచారు. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. ఇది బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం అని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు. మొత్తం ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఉండగా.. అందులో 56 శాతం ఖాతాలు మహిళల పేరిటే ఉండటం విశేషం. ఖాతాదారులకు ఇప్పటివరకూ 41.29 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాతాల ద్వారా ఉచిత ప్రమాదబీమా, పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నారు.ం

కనీస మొత్తం లేకుండానే రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం, ముద్రా రుణాలు అందిస్తున్నారు. జన్ ధన్-ఆధార్- మొబైల్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమ అవుతున్నాయి. 2014 ఆగస్టు 28న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఖాతాల వల్ల ప్రజలు భద్రంగా డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులువు అవుతుంది. జన్‌ధన్ ఖాతాలను కనీస నిల్వ లేకుండానే నిర్వహించుకోవచ్చు.. కానీ చెక్కు సౌకర్యం కావాలంటే మాత్రం ఖాతాలో కనీస బ్యాలన్స్ తప్పనిసరి నిబంధన విధించారు.

# ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

**- 80 మంది సంస్థ యాత్రికులు వరదల్లో గల్లంతు**
**-కన్నీటి పర్యంతం అయిని జగ్గీవాసుదేవ్**

చెన్నై,ఆగస్ట్27): ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామనుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజీ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటిపర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.

# ఫోన్ వాడొద్దన్న తండ్రి..బాలిక ఆత్మహత్య

హైదరాబాద్,ఆగస్ట్27: తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఓ బాలిక కఠిన నిర్ణయం తీసుకుంది. ఉప్పుగూడ రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి ప్రాణాలు తీసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. కాచిగూడకు చెంది న ఓ బాలిక అస్తమానం ఫోన్‌లో గడిపేది. ఇది గమనించిన తండ్రి.. పలుమార్లు ఆమెను మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆ బాలిక.. ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత గురువారం ఉదయం ఉప్పుగూడ రైల్వేస్టేషన్ సమీపంలో శవమై తేలింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వెంటనే బాలిక వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఖేలో ఇండియా సంవాద్

**- దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం**
**-క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు**



న్యూఢిల్లీ,ఆగస్ట్27 దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ÷-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు.

ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# నేపాల్ వరదల్లో చిక్కుకున్న వారిపై ఆరా

అమరావతి,ఆగస్ట్27: నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమ సమాచారాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నేపాల్‌ల్లో చిక్కుకున్న ఏడుగురు ఏపీ యాత్రికుల గురించి అడిగి తెలుసుకున్నారు. నలుగురు సురక్షితంగా ఉన్నారని.. మరో ముగ్గురి ఆచూకీ లభ్యం కాలేదని మంత్రికి ఏపీ ఢిల్లీ భవన్ అధికారులు తెలియజేశారు. కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, ఈషా ఫౌండేషన్ గ్రూప్‌కు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మిల ఆచూకీ లభించలేదని వెల్లడించారు

. కనిపించకుండా పోయిన ముగ్గురి ఆచూకీని కనుగొనేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని లోకేశ్ సూచించారు.

చైనాలోని గైరోంగ్ ఎంబసీ వద్ద ఈషా ఫౌండేషన్ సభ్యుడు శశికుమార్ చివరిసారిగా కనిపించినట్లు తెలుస్తోంది. కర్నూలు జిల్లాకు చెందిన భాస్కర్ శాస్త్రి సహా మరో ముగ్గురు.. కైలాస మానససరోవర్ యాత్రకు వెళ్లి వరదల్లో చిక్కుకున్నా.. క్షేమంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. సురక్షితంగా ఉన్న వారిని వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# జిందాల్ వర్సిటీలో లెక్చర్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్27 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఆహ్వానం అందింది. విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్' ఇవ్వాలని యూనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడమీని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లోనూ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశేష గుర్తింపు సాధించింది. గతంలో రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, భారత ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సహా పలువురు ప్రముఖులు జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేటీఆర్ ఈ ఆహ్వానాన్ని స్వీకరించి యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులతో తన ఆలోచనలను పంచుకుంటారని యూనివర్సిటీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# హన్మకొండలో బిఆర్ఎస్ ధర్న

వరంగల్,ఆగస్ట్27 బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
శుక్రవారం 28-8-2026

# గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం ఆగస్టు 26:గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






# మానవతా సేవకు ప్రతీకగా రక్తదాన శిబిరంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య






నందిగామ ఆగస్టు 26 :
మానవ మహోపకారి, విశ్వ కారుణ్యమూర్తి, జగత్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహీ వసల్లం వారి జన్మదినాన్ని పురస్కరించుకుని నందిగామ పట్టణంలోని ప్రతిభ హైస్కూల్ వేదికగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు.
ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, కూటమి నాయకులతో కలిసి రక్తదాన శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సౌమ్య , రక్తదాతలను అభినందించారు. అత్యవసర సమయంలో ఒకరి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో విలువైన సేవ అని, సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహీ వసల్లం బోధించిన ప్రేమ, దయ, సేవా భావాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలంతా పరస్పర సహకారం, సోదరభావంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సౌమ్య ఆకాంక్షించారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, మత పెద్దలను, కూటమి నాయకులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- మాచర్లలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ




మాచర్ల,ప్రతినిధి, ఆగస్టు 26:
పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాచర్ల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డులోని సెయింట్ జేవియర్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటన, విశాఖపట్నంలో ఎల్‌కేజీ విద్యార్థి మృతి ఘటన వంటి పరిణామాలు పాఠశాలల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు.
ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సురక్షిత వాతావరణం కల్పించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం మాచర్ల మండల రెవెన్యూ అధికారి బి. కిరణ్‌కుమార్‌కు మెమొరాండం అందజేశారు.
ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ బి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి, ఉత్తమ ఉపాధ్యాయుల నుంచి విద్యను పొందడం వల్లే తాము నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.
పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు ఉపాధ్యాయుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.
ఎంఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించి, సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల రవాణా విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాఠశాల బస్సులు, విద్యార్థుల రవాణా వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హత, భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో దృష్టి సారించాలని కోరారు.
విద్యార్థులను సోషల్ మీడియా ప్రభావం నుంచి దూరంగా ఉంచడంతో పాటు వారి నడవడిక, స్నేహితుల పరిచయాలు, ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.మాచర్ల పట్టణంలో మొత్తం 48 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు






ఇబ్రహీంపట్నం ఆగస్టు 26:గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.
గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం సొంత నిధులతో సీసీటీవీ కెమెరాలు.. పట్వారీ శశిధర్



ఆగస్టు26 శేరిలింగంపల్లి ప్రతినిధి:
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్2లో శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దేవాలయం నందు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు దృష్టిలో ఉంచుకుని "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో, తన సొంత నిధులతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగింది.
తమ సొంత నిధులతో "సీసీటీవీ కెమెరాలను" ఏర్పాటు చేసి కాలనీలోని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కాలనీ భద్రతకు తోడ్పడిన మన ప్రజా నాయకులు పట్వారీ శశిధర్ పీజేఆర్ నగర్ ఫేస్2" కమిటీ సభ్యులు,కాలనీవాసులు.కాలనీ పెద్దలు యాదగిరి, శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తన ప్రధాన బాధ్యతని, కాలనీలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు జరుగకుండా,భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యల విషయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీలో భద్రత మరింత పటిష్టం అవుతుందని, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించేందుకు పోలీసులకు కూడా ఇది సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగయ్య, బాబ్జి కాలనీవాసులు యాదగిరి, శ్రీనివాస్,బాలస్వామి గౌడ్, దశరత్ గౌడ్, రాజు,నరేష్, మల్లేష్, యువకులు.టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మానందపురం గ్రామంలో తహసీల్దార్ విచారణలు



మాచర్ల ప్రతినిధి ఆగస్టు 26:
మాచర్ల మండలం బ్రహ్మానందపురం గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో విచారణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తులు, సమస్యలను పరిశీలిస్తూ సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణ ప్రక్రియను అధికారులు, సిబ్బంది సమన్వయంతో కొనసాగించారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు గర్వించదగ్గవి



ఆగస్టు 26: శేరిలింగంపల్లి ప్రతినిధి:
మహమ్మద్ ప్రవక్త జన్మించిన రోజు ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కేటీఆర్ నగర్ కాలనీ లలో ఉన్న దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా




వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన



పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11

డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది.

కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవ చ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమాను లతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొ చ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు




ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులని న్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది.

మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బు లు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుం డా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# అఫ్గాన్‌తో టి20 సిరీస్ కు అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది.భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వ ంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమ య్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది



ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.

# రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం

- శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా అజేయ శతకం
- శ్రీలంకతో డ్రాగా ముగిసిన రెండో టెస్ట్
- టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం



శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయిలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండీస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. 32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిభిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిడ్డుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది.ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ వెంటనే షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. వర్షం అంతరాయం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం, భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం లోపించడం.. గిల్ సేన విజయాన్ని అడ్డుకున్నాయి.

## సంపాదకీయం

# మంచుకొండల్లో మహా విలయం

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి.ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు. ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉద్ధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషీ, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

# నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక

**- చైనా నిర్మిస్తున్న డ్యామ్‌తో భారత్‌కు ముప్పే**
**-బ్రహ్మపుత్రపై చైనా డ్యామ్ ప్రకృతి విలయానికి నాంది**
**-ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు**

న్యూఢిల్లీ,ఆగస్ట్27 నేపాల్ విలయం తరవాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహనా ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది. అయితే, ఈ నిర్మాణ ప్రాంతమే ఇప్పుడు భారత్‌కు సమస్యగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆ మధ్య చైనా జియలాజికల్ సర్వే పర్యవేక్షణలో ఓ అధ్యయనం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం అడుగు భాగంలోనే 'పైజెన్ ఫాల్ట్' (పగులు) ఉందని, ఇది అక్కడున్న రాళ్లను చీల్చుతున్నట్లుగా అందులో గుర్తించారు. ఈ బీటలు జల విద్యుత్ ప్రాజెక్టు సమీపంలో నిర్మించే డ్యామ్‌లు, రోడ్లు, వంతెనలు, సొరంగాల వంటి మౌలిక సదుపాయాలను గణనీయంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల భూకంపాలు సంభవిస్తే ఇక్కడ పరిస్థితిని అంచనా వేయడం కూడా కష్టమేనని నిపుణులు పేర్కొంటున్నారు. బ్రహ్మపుత్ర నదిపై భారత్‌లో కోట్లాది మంది ప్రజల జీవనం ఆధారపడి ఉంది. అస్సాం, అరుణాచల్ రాష్ట్రాల ప్రజలకు ఈ నదే ప్రాణాధారం. మామూలుగానే ఏటా బ్రహ్మపుత్రలో వరదల కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడు చైనా ఈ డ్యామ్‌ను నిర్మించిన తర్వాత.. ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తి మెగా డ్యామ్ నుంచి ఒక్క పెట్టున అపార జలరాశిని విడుదలచేస్తే అది మన ఈశాన్య రాష్ట్రాల్లో విలయం సృష్టించే ప్రమాదం ఉంది. మరోవైపు, డ్యామ్ నిర్మాణం వల్ల బ్రహ్మపుత్రలో ప్రవాహం తగ్గిపోయినా పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయి. చైనా దిగువకు నీటికి విడుదల చేయకపోయినా.. నదిలో నీటి లభ్యత తగ్గితే సాగునీటికీ, తాగునీటికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే బీజింగ్ మెగా డ్యామ్ సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ కూడా 11వేల మెగావాట్ల సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదిలో నిర్మించతలపెట్టిన ఈ డ్యామ్.. ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు సాయపడుతుంది. కొందరు



భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం.

# నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు

**విషాదంలో 175కు పెరిగిన మృతుల సంఖ్య**
**సహాయక చర్యలకు అనుమతి కోరిన జగ్గీవాసుదేవ్**

ఖాట్మండ్,ఆగస్ట్27 నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు. ఈ విషాదంలో మృతుల సంఖ్య 175కు పెరిగింది. నేపాల్ లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం.. ఈ ఆకస్మిక వరదల కారణంగా 826 మంది ఆచూకీ గల్లంతయ్యింది. వారిలో 85 మంది భద్రతా సిబ్బంది కాగా.. 162 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 579 పర్యాటకులు ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ భారీ విపత్తు తీవ్రతను అంచనా వేస్తున్నాం అని ఖనాల్ పేర్కొన్నారు. అటు టిబెట్ వైపు 588 మంది గల్లంతయ్యారు. వారిలో 260 మంది విదేశీయులే. హిమాలయాల్లో కరిగిన మంచు జలవనరుల్లో నీటి మట్టాలను పెంచుతుందని, ఇప్పుడు మనందరం చూసింది అదేనని నేపాల్ మంత్రి అన్నారు. ఈ వరద మరింత దిగువకు ప్రవహించి ఉంటే.. భారత రాష్ట్రాలపైనా ప్రభావం పడేదని తెలిపారు. గతంలోనూ ఇలా జరిగిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. భారత్, చైనా, నేపాల్, భూటాన్ పర్యావరణపరంగా అనుసంధానమై ఉన్నాయని, ఈ దేశాలు తమ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు సంభవించిన వరద గురించి చైనాకు ముందే తెలిసినా నేపాల్‌ను అప్రమత్తం చేయలేదని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి స్పందన వచ్చింది. ఈ వరదల్లో ఈశా ఫౌండేషన్‌కు చెందిన దాదాపు 80



మంది గల్లంతైన సంగతి తెలిసిందే. దీనిపై సద్గురు జగ్గీ వాసుదేవ్ స్పందించారు. సహాయక చర్యల్లో సహకరించేందుకు తనతోపాటు మరికొంతమంది వాలంటీర్లను అనుమతించాలని చైనా అధికారులను కోరారు. ప్రకృతి విపత్తుతో అల్లకల్లోమైన హిమాలయ దేశానికి భారత్ ఆపన్న హస్తం అందించింది. రెండు విమానాల్లో 47.5 టన్నుల సహాయక సామగ్రితో పాటు రెస్క్యూ బృందాలను ఖాఠ్మాండూకు పంపింది.

# రాఖీ పౌర్ణమి..అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక

హైదరాబాద్,ఆగస్ట్27'రక్ష' అనగా రక్షణ, 'బంధన్' అనగా కట్టడం. సోదరి తన సోదరుని క్షేమంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ చేతికి రాఖీ కడుతుంది.హామీ: సోదరుడు ఎల్లప్పుడూ తనకు అండగా ఉంటానని, రక్షణగా నిలుస్తానని సోదరీమణులకు మాటిస్తాడు. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, శ్రావణ మాసం పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. దీనిని కొన్ని ప్రాంతాలలో 'జంధ్యాల పౌర్ణమి' అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఈ రోజే జంధ్యం ధరించేవారు కొత్త జంధ్యాన్ని మారుస్తారు. హిందువులు జరుపుకునే పండుగల్లో రాఖీ ఒకటి. ఈ వేడుక సోదర, సోదరీమణులకు మధ్య ప్రేమకు గుర్తుగా పేరుగాంచింది. రాఖీ కట్టిన తన సోదరికి సోదరుడు తన జీవితాంతం అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుడి మణికట్టుపై రాఖీకట్టి స్వీటు తినిపించి, హారతినిస్తారు. తనకు రాఖీ కట్టిన సోదరికి ఏదైనా చిరుకానుక బహుమతిగా ఇచ్చి జీవితాంతం కాపాడతానని హామీ ఇచ్చినట్లుగా భావిస్తారు. శుక్రవారం అక్కాతమ్ముళ్లు ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోనున్నారు. ఈ రాఖీ పర్వదినంపై నాటి నుంచి నేటి వరకు అనేక పురాణాలు, కథలు ప్రచారంలో ఉన్నాయి. సోదరుడికి కట్టే రాఖీలు



సోదరీమణులకు ఎంతో రక్షణ కవచంగా నిలుస్తాయని విశ్వాసం. మార్కెట్‌లో రుద్రాక్ష, స్టోన్, వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుందన్‌లు, మెరుపులు జరీతో పాటు స్పాంజితో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. పిల్లలను ఆకర్షించేందుకు కార్టున్ రాఖీలు కూడా వచ్చాయి.పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు ధరించేవారు. రానురాను అవి చిన్నగా మారిపోయాయి. మళ్లీ ఈ సంవత్సరం మార్కెట్‌లోకి పెద్దపెద్ద రాఖీలు దుకాణాల్లో దర్శనిమిచ్చాయి. ఈనెల 28న సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టుకోవచ్చని వేద పండితులు చెబుతున్నారు.

--------------



# స్టాక్ మార్కెట్లకు మళ్లీ షాక్..

## భారీగా నష్టపోయిన సూచీలు..!

అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. హర్మూజ్ జలసంధి (స్రేత్సుట్ శీట పై జరుగుతున్న చర్చల్లో పురోగతి లేకపోవడం ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచింది. దాంతో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ (దీూజు) 539 పాయింట్లు నష్టపోయి 76,933 వద్ద ముగిసింది. నిఫ్టీ (చీఅట్ఎ) 116 పాయింట్లు తగ్గి 24,090 వద్ద స్థిరపడింది. బ్యాంక్ నిఫ్టీ 273 పాయింట్లు పడిపోయి 57,509 వద్ద ముగిసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.10 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.13 శాతం నష్టపోయాయి.

ఎన్ఎస్ఈలో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. ప్రైవేట్ బ్యాంకులు, ఫార్మా, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ మాత్రం స్వల్ప లాభాలు నమోదు చేశాయి. సిమెంట్ రంగ సూచీ 1.33 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 0.94 శాతం, మీడియా 0.89 శాతం, మెటల్స్ 0.86 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్‌లో స్వల్పకాలంలో ఒడుదొడుకులు కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా కోలుకుంది.

గత సెషన్‌లో 95.40 స్థాయికి పడిపోయిన రూపాయి గురువారం 95.50 సమీపంలో ట్రేడైంది. విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం, కంపెనీల మెరుగైన ఆర్థిక ఫలితాలు దేశీయ మార్కెట్లకు కొంత మద్దతుగా ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

రక్షణ పొందుతున్నాయని పేర్కొన్నాయి.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్ జాక్సన్ హోల్ ప్రసంగంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, భవిష్యత్ విధానంపై ఆయన చేసే వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# బరువు తగ్గేందుకు ఎలాంటి ఆహారాలను తినాలి



బరువు తగ్గేందుకు చాలామంది కేలరీలను లెక్కించడం, ఆహారం పరిమాణాన్ని తగ్గించడం, ఆకలిని నియంత్రించడం వంటి పద్ధతులను అనుసరిస్తుంటారు. అయితే వీటికి భిన్నంగా ఆహారంలో ఎలాంటి పదార్థాలను ఎంచుకుంటున్నా మన్నదే కీలకమని తాజా అధ్యయనం సూచిస్తోంది. తక్కువ కొవ్వు, పూర్తిగా మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం ద్వారా కేలరీలను ప్రత్యేకంగా లెక్కించాల్సిన అవసరం లేకుండానే వాటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు బరువును నియంత్రించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. 16 వారాల పాటు సాగిన క్లినికల్ ట్రయల్‌లో అధిక బరువు ఉన్న పెద్దలను పరిశీలించారు. ఇందులో ఒక వర్గానికి పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పుధాన్యాలపై ఆధారపడిన తక్కువ కొవ్వు శాకాహార ఆహారాన్ని అందించారు. మరో వర్గం తమ సాధారణ ఆహారపు అలవాట్లను కొనసాగించింది. ముఖ్యంగా ఏ వర్గానికీ కేలరీల పరిమితిని విధించలేదు. ఎంత ఆహారం తినాలో కూడా నిర్దేశించలేదు.

**శాకాహారం తింటే..**

అధ్యయనంలో తక్కువ కొవ్వు శాకాహార ఆహారం తీసుకున్నవారు రోజుకు సగటున 357 కేలరీలు తక్కువగా తీసుకున్నట్లు గుర్తించారు. అయినప్పటికీ వారు తినే ఆహారం మొత్తం బరువులో గణనీయమైన మార్పు కనిపించలేదు. అంటే ఆహారం పరిమాణం పెద్దగా తగ్గించకుండానే కేలరీల వినియోగం తగ్గింది. దీనికి ప్రధాన కారణం ఎనర్జీ డెన్సిటీ అని పరిశోధకులు పేర్కొన్నారు. అంటే ఒక గ్రాము ఆహారంలో ఎన్ని కేలరీలు ఉన్నాయన్నది. కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు వంటి మొక్కల ఆధారిత ఆహారాల్లో నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల వాటిలో ప్రతి గ్రాముకు ఉండే కేలరీలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. దీంతో కడుపు నిండేంత ఆహారం తీసుకున్నప్పటికీ మొత్తం కేలరీల వినియోగం తక్కువగా ఉంటుంది. అధ్యయనం ప్రకారం శాకాహార ఆహారం తీసుకున్నవారి ఆహారంలో ఎనర్జీ డెన్సిటీ సుమారు 30 శాతం తగ్గింది. ఎనర్జీ డెన్సిటీ ఎంత ఎక్కువగా తగ్గిందో, అంత ఎక్కువ బరువు తగ్గుదలతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కేలరీల వినియోగంలో వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ సంబంధం కొనసాగింది.

ఆకలి, తృప్తిపై ప్రభావం..శాకాహార ఆహారంలో మాంసం, పాల ఉత్పత్తులు, గుడ్లు వంటి అధిక కేలరీల సాంద్రత కలిగిన జంతు ఆధారిత ఆహారాలను తగ్గించి, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి తక్కువ కేలరీలు కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకున్నారు. వీటిలో నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల తక్కువ కేలరీలతోనే ఎక్కువ పరిమాణంలో ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. ఆహారంలోని ఎనర్జీ డెన్సిటీ మన ఆకలి, తృప్తిపై కూడా ప్రభావం చూపిస్తుంది. తక్కువ ఎనర్జీ డెన్సిటీ కలిగిన ఆహారాన్ని తీసుకున్నప్పుడు శరీరంలోని సహజమైన ఆకలి నియంత్రణ సంకేతాలు మనకు అనుకూలంగా పనిచేస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఫలితంగా కడుపు నిండిన భావన కలిగినప్పటికీ మొత్తం కేలరీల వినియోగం తగ్గుతుంది. బరువు తగ్గేందుకు సాధారణంగా చిన్న పరిమాణాల్లో తినాలని, కేలరీలను కచ్చితంగా లెక్కించాలని సూచిస్తుంటారు. అయితే ఈ అధ్యయనం ఆహారం పరిమాణాన్ని తగ్గించడం కంటే, ప్లేట్‌లో ఉండే ఆహారాల స్వభావాన్ని మార్చడం మరో మార్గంగా ఉంటుందని సూచిస్తోంది. నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండే మొక్కల ఆధారిత ఆహారాలను ఎంచుకోవడం ద్వారా తృప్తిగా తింటూనే కేలరీల వినియోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

**అందరికీ ఒకే విధంగా పనిచేస్తుందా..**

అయితే ఈ అధ్యయనం 16 వారాల ట్రయల్‌పై ఆధారపడి ఉందని గుర్తుంచుకోవాలి. తక్కువ కొవ్వు శాకాహార ఆహారం అందరికీ ఒకే విధంగా పనిచేస్తుందని దీని ఆధారంగా చెప్పలేం. బరువు నియంత్రణ కోసం ఆహారంలో పెద్ద మార్పులు చేసుకునే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, పోషక అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. బరువు తగ్గేందుకు ఎప్పుడూ తక్కువ ఆహారం తినాల్సిన అవసరం ఉండదని ఈ అధ్యయనం సూచిస్తోంది. కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి తక్కువ ఎనర్జీ డెన్సిటీ కలిగిన మొక్కల ఆధారిత ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తృప్తిగా తింటూనే కేలరీల వినియోగాన్ని తగ్గించుకోవడం, తద్వారా బరువు నియంత్రణకు మద్దతు పొందడం సాధ్యమవుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

# ప్రీ డయాబెటిస్ సమస్య ఉందా.. ఉదయం అల్పాహారం కీలకం .. ఎందుకంటే..?



ప్రీడయాబెటిస్ ఉన్నవారు ఉదయం తీసుకునే అల్పాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రోజును సరైన ఆహారంతో ప్రారంభించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా, రోజంతా శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. ముఖ్యంగా అధికంగా శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లకు బదులుగా ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారాన్ని ఎంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే కొందరిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీనిని డాన్ ఫినామినన్ గా పేర్కొంటారు. కార్టిసాల్, గ్రోత్ హార్మోన్ల ప్రభావంతో తెల్లవారుజామున సహజంగానే రక్తంలో చక్కెర పెరుగుతాయి. అందువల్ల ఉదయం తీసుకునే మొదటి భోజనం రోజంతా శరీరంలోని మెటబాలిక్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉండటానికి, మధ్యాహ్నం సమయంలో శక్తి ఒక్కసారిగా తగ్గిపోకుండా ఉండటానికి సహాయపడుతుంది.

**జీర్ణక్రియ నెమ్మదిగా సాగేలా..**

ప్రీడయాబెటిస్‌లో శరీరంలోని కండరాలు, కొవ్వు కణజాలం, కాలేయంలోని కణాలు ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తాయి. ఫలితంగా రక్తంలోని గ్లూకోజ్‌ను నియంత్రించేందుకు ప్యాంక్రియాస్ ఎక్కువ ఇన్సులిన్‌ను విడుదల చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో వైట్ బ్రెడ్, చక్కెర కలిపిన సిరియల్స్, ప్యాకెట్ జ్యూస్ వంటి శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లు అధికంగా ఉండే అల్పాహారం తీసుకుంటే రక్తంలో చక్కెర వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. దీనికి బదులుగా కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన సమతుల్యమైన అల్పాహారం తీసుకోవడం మంచిది.

# ఒకే రకమైన నొప్పిని వ్యక్తులు వేర్వేరుగా అనుభవిస్తారు..



ఒకే రకమైన గాయం ఇద్దరికి అయినప్పటికీ.. ఒకరికి తీవ్రమైన నొప్పి అనిపిస్తే, మరొకరు అదే గాయాన్ని తక్కువ నొప్పితోనే భరిస్తారు. అలాగే ఒకరు త్వరగా కోలుకుంటే, మరొకరికి పూర్తిగా కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. గాయం తీవ్రత ఒక్కటే నొప్పిని, కోలుకునే వేగాన్ని నిర్ణయించదని నిపుణులు చెబుతున్నారు. మెదడు, నరాలు, జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, చికిత్స, పునరావాసం వంటి అనేక అంశాలు నొప్పి అనుభూతిని, రికవరీని ప్రభావితం చేస్తాయి. శరీరంలోని కణజాలం దెబ్బతిన్నప్పుడు నొప్పిని గుర్తించే ప్రత్యేక నరాల చివరలు స్పందిస్తాయి. వేడి, ఒత్తిడి లేదా కణజాలానికి జరిగిన నష్టం వంటి ప్రమాదకరమైన ఉద్దీపనలను ఇవి గుర్తించి, పరిధీయ నరాలు, వెన్నుపాము ద్వారా మెదడుకు సంకేతాలను పంపిస్తాయి. ఆ సంకేతాలను మెదడు విశ్లేషించి నొప్పిగా అనుభూతి చెందేలా చేస్తుంది. అయితే ఈ నొప్పి తీవ్రత కేవలం గాయం ఎంత పెద్దదన్నదానిపైనే ఆధారపడదు. జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, భయం, గత అనుభవాలు, అంచనాలు, సామాజిక మద్దతు వంటి అంశాలు కూడా ప్రభావం చూపుతాయి.

నొప్పి అంటే..నొప్పి అనేది కేవలం శరీరంలో కణజాలం దెబ్బతిన్నదానికి కొలమానం కాదు. ఇది శారీరక, మానసిక, సామాజిక అంశాల కలయికతో ఏర్పడే వ్యక్తిగత అనుభవం. అందుకే ఒకే రకమైన గాయం ఉన్న ఇద్దరు వ్యక్తులు పూర్తిగా భిన్నమైన స్థాయిలో నొప్పిని అనుభవిస్తారు. నొప్పి ప్రధానంగా వివిధ విధానాల్లో కనిపిస్తుంది. కణజాలం దెబ్బతినడం లేదా వాపు కారణంగా వచ్చే నొప్పిని నోసిసెప్టివ్ పెయిన్ అంటారు. నరాల వ్యవస్థకు నష్టం కలిగినప్పుడు వచ్చే నొప్పిని న్యూరోపాథిక్ పెయిన్ అంటారు. స్పష్టమైన కణజాల లేదా నరాల నష్టం లేకపోయినా నొప్పిని ప్రాసెస్ చేసే విధానంలో మార్పుల వల్ల కలిగే నొప్పిని నోసిప్లాస్టిక్ పెయిన్‌గా పేర్కొంటారు. నొప్పిని ఎంత తీవ్రంగా అనుభవిస్తామన్నదానిలో నాడీ వ్యవస్థ, జన్యువులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. నొప్పి సంకేతాలను నియంత్రించే అనేక రసాయనాలు, రిసెప్టర్లు, నాడీ మార్గాలు శరీరంలో ఉంటాయి. వీటి స్పందనలో వ్యక్తుల మధ్య జన్యుపరమైన తేడాలు ఉంటాయి. నరాల చివరల సున్నితత్వం, హార్మోన్లు, శరీరంలోని వివిధ రసాయనాల ప్రభావం మారడం వల్ల కూడా ఒకే గాయానికి ఇద్దరు వ్యక్తులు భిన్నంగా స్పందిస్తారు.

**వయస్సు, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు..**

వయసు, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు కూడా నొప్పి, రికవరీపై ప్రభావం చూపుతాయి. మధుమేహం, ఆస్టియోపోరోసిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు గాయానికి ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులతో పోలిస్తే భిన్నంగా స్పందిస్తారు. ముఖ్యంగా మధుమేహం కారణంగా ఎక్కువకాలం రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటే పరిధీయ నరాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీనివల్ల నొప్పి, తిమ్మిరి, జలదరింపు లేదా స్పర్శ, వేడి, నొప్పిని గుర్తించే సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. నొప్పి తక్కువగా ఉందని గాయం కూడా చిన్నదే అని భావించడం సరికాదు. నరాల స్పందన తగ్గిపోయిన వ్యక్తికి తీవ్రమైన గాయం అయినప్పటికీ పెద్దగా నొప్పి అనిపించదు. మరోవైపు బయటకు కనిపించే గాయం చిన్నదిగా ఉన్నప్పటికీ కొంతమందికి తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఒకేలా కనిపించే రెండు గాయాల వల్ల శరీరం లోపల జరిగే నష్టం కూడా వేర్వేరుగా ఉంటుంది.

# బరువు తగ్గించడంలో జీఎల్‌పీ-1 మందులా పనిచేస్తున్న ఈ పండు.. ఆన్‌లైన్ ప్రచారంలో నిజమెంత..?



బరువు తగ్గేందుకు సహజ మార్గాలను అనుసరించాలని కోరుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ఇటీవల బార్బెర్రీ బెరడు, అందులో ఉండే బెర్బెరిన్ అనే మొక్కల సమ్మేళనం గురించి చర్చ ఎక్కువగా జరుగుతోంది. కొందరు దీనిని నేచర్స్ ఓజెంపిక్ గా కూడా పిలుస్తున్నారు. అయితే నిజంగా ఇది బరువు తగ్గించడంలో ఎంతవరకు సహాయపడుతుంది? దీనిపై అందుబాటులో ఉన్న పరిశోధనలు ఏం చెబుతున్నాయో తెలుసుకోవడం ముఖ్యం. బెర్బెర్రీ బెరడు సంప్రదాయ వైద్యంలో ఉపయోగించే ఒక మూలికా పదార్థం. దీన్ని సప్లిమెంట్ రూపంలో బరువు తగ్గేందుకు ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే బెర్బెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలు, గ్లూకోజ్ మెటబాలిజం, కొవ్వు జీవక్రియ వంటి అంశాలపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. బార్బెర్రీ బెరడును నేచర్స్ ఓజెంపిక్ గా పిలవడానికి ప్రధాన కారణం రక్తంలో చక్కెర నియంత్రణపై బెర్బెరిన్ చూపే ప్రభావం. జీఎల్‌పీ-1 తరహా మందులు ఒకే విధంగా పనిచేయవని గుర్తుంచుకోవాలి. వాటిని ఉపయోగించే విధానం, ఉపయోగాలు భిన్నంగా ఉంటాయి.

**బరువును తగ్గిస్తుందా..**

బెర్బెరిన్ బరువు తగ్గడంలో ఎలా సహాయపడుతుందనే దానిపై కొన్ని పరిశోధనలు జరిగాయి.ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర నియంత్రణకు సహకరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే గ్లూకోజ్ మెటబాలిజం,ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశోధనలు పేర్కొంటున్నాయి.

# సినిమా విజయం చిత్ర పరిశ్రమలో అందరిది



ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. 'ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి' అని పేర్కొన్నారు. ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. 'ఇరుముడి'లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు' అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ చిత్ర విజయం అర్థమైనదని పేర్కొన్నారు. చిరు పోస్ట్‌పై రవితేజ స్పందించారు. 'చెప్పారు. విడుదలైన నాటి నుంచి థియేటర్స్ హౌస్ ఫుల్‌తో కళకళలాడుతుండగా, ఆరో రోజు కూడా అదే జోరు కొనసాగింది.




# టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ.2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది.ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు.



## నటుడు నారాయణరావు కన్నుమూత

ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన 'అంతులేని కథ' చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. 'అంతులేని కథ', 'ముత్యాల పల్లకి', 'అంగడి బొమ్మ', 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు.్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు.

# మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

**రంగస్థలంను మించి ఉంటుందంటూ ప్రచారం**

టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద




మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు



ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం,

ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం

అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన




100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.